



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, నవంబరు 30, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-


# ఓటుకు రెడీ!



**ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్**

**సమస్యాత్మక కేంద్రాల్లో మాత్రం 4 గంటలకే ముగింపు**

**119 నియోజకవర్గాల్లో 35,655 పోలింగ్ కేంద్రాలు సిద్ధం**

**వాటిలో 12 వేలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు**

**దివ్యాంగులకు 120.. మహిళలకు 587 ప్రత్యేక కేంద్రాలు**

హైదరాబాద్, నవంబరు 29 : బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కొనసాగించడమా!? దానిని మార్చి.. కాంగ్రెసకు ఒక్క అవకాశం ఇవ్వడమా!? లేక.. బీసీ సీఎం నినాదంతో ముందుకు వచ్చిన బీజేపీని ఆదరించడమా!? రాబోయే ఐదేళ్ల కాలానికి పాలకులుగా ఎవరు ఉండాలో ఓటరు నిర్ణయించనున్నాడు. రాష్ట్ర, ప్రజల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయనున్నాడు. సుమారు నెల రోజులపాటు ఆయా పార్టీల ప్రచార హోరును నిశితంగా గమనించిన ఓటర్లు.. తమ తీర్పును ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఇప్పటి వరకూ ఆయా పార్టీలు, అభ్యర్థులు చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలను బేరీజు వేసుకుని తమ విలువైన ఓటును వేయనున్నారు. ఇందుకు ఎన్నికల కమిషన్ సర్వం సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటిలో గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ పోలింగ్ జరగనుంది. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మాత్రం సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగియనుంది. ఇక, పోలింగ్ పండుగలో పాల్గొనేందుకు ప్రజలూ సిద్ధమయ్యారు. పట్టణాలు, నగరాల నుంచి సొంత గ్రామాలకు తరలి వెళ్లారు.. వెళుతున్నారు కూడా! అదే సమయంలో, ప్రచార పర్వాన్ని ముగించిన పార్టీలూ ప్రలోభాల పర్వానికి తెరలేపాయి. కొంచెం ముందు నుంచే మద్యం, మటన్ పంపిణీ ప్రారంభించిన అభ్యర్థులు.. చివరి నిమిషంలో 'మనీ మంత్రం' వేస్తున్నారు! కొన్ని నియోజక వర్గాల్లో రూ.500 నుంచి రూ.5000 వరకూ స్థానిక డిమాండ్‌ను బట్టి పంపిణీ చేస్తున్నారు! కీలకమైన ఓ నియోజకవర్గంలో ఓటుకు రూ.10 వేలు కూడా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది! ఈ ప్రలోభాల పర్వంలో ప్రత్యర్థులకు అందని స్థాయిలో అధికార పార్టీ దూసుకుపోతుంటే.. దాని వెనకే కాంగ్రెస్, బీజేపీలూ అడుగులు వేస్తున్నట్లు సమాచారం! కొన్ని నియోజకవర్గాల్లో ఒక్కో అభ్యర్థి రూ.20 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకూ ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈసారి తెలంగాణలో అసెంబ్లీ ఎన్నిక ఖర్చులో రికార్డులు సృష్టించనుంది. ప్రస్తుత అంచనా ప్రకారం.. దేశంలోనే ఖరీదైన ఎన్నికలుగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు గుర్తింపు పొందుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక, పోలింగ్ ముగిసిన వెంటనే.. సాయంత్రం ఐదు గంటల తర్వాత నుంచి ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలా ఉంటాయనే అంశంపై ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృతమైంది.




# నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద ఉద్రిక్తత



పల్నాడు జిల్లా: ఏపీ పోలీసులపై తెలంగాణ పోలీసులు దౌర్జన్యానికి దిగారు. నాగార్జునసాగర్ డ్యామ్‌పై తమ పరిధిలో ఫెన్సింగ్ వేసుకోవడానికి ఇరిగేషన్ అధికారులు పోలీసుల సహకారం కోరారు. వారికి సెక్యూరిటీ కల్పించడానికి సాగర్ డ్యామ్‌పై వెళ్లడానికి ఏపీ పోలీసులు ప్రయత్నించారు. సాగర్ డ్యామ్‌పైకి ఏపీ పోలీసులను, ఏపీ ఇరిగేషన్ అధికారులను వెళ్లకుండా తెలంగాణ పోలీసులు గేటు వేసి అడ్డుకున్నారు. గేటు తీయమని శాంతియుతంగా ఎంత చెప్పినా తెలంగాణ పోలీసులు వినలేదు. ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్న గేటుకు సంబంధించిన సెన్సార్‌ను తెలంగాణ పోలీసులు పగలగొట్టారు. ఏపీ ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు వారికి సెక్యూరిటీ కల్పించారు. పోలీసుల సహకారంతో సాగర్ డ్యామ్‌పై ఏపీ సరిహద్దుల్లో తమ పరిధిలో ఇరిగేషన్ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

**ఇన్ని రోజులు లేని హడావుడి పోలింగ్ రోజే ఎందుకు?: కోమటిరెడ్డి**

సాగర్ డ్యామ్‌పై పోలీసుల హడావుడి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందిస్తూ.. సాగర్ డ్యామ్‌పై పోలీసుల డ్రామా కేసీఆర్ పనేనన్నారు. ఓడిపోతున్నారని కేసీఆర్‌కు అర్థమై తెలంగాణ సెంటిమెంట్ రగిలిస్తున్నారని మండిపడ్డారు. ఇన్ని రోజులు లేని హడావుడి పోలింగ్ రోజే ఎందుకు అవుతోందని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ఎన్నికల కోసం వాడుతున్నారని కోమటిరెడ్డి దుయ్యబట్టారు.

# ఢిల్లీ చీఫ్ సెక్రటరీ పదవీకాలం 6 నెలలు పొడిగింపు... సుప్రీం



న్యూఢిల్లీ: ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నరేష్ కుమార్ పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించేందుకు సుప్రీంకోర్టు బుధవారంనాడు అనుమతించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 30వ తేదీతో నరేష్ కుమార్ పదవీకాలం ముగియాల్సి ఉంది. అయితే నిర్దేశిత రిటైర్మెంట్ గడువును మరో ఆరు నెలలు పొడిగించాలని అనుకుంటున్నట్టు సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఇందుకు అత్యున్నత న్యాయస్థానం సమ్మతి తెలిపింది. కేంద్ర నిర్ణయం రాజ్యాంగం నిర్దేశించిన అధికారాల పంపిణీని ఉల్లంఘించడం లేదని కోర్టు అభిప్రాయపడింది. ఢిల్లీ ప్రభుత్వ పరిధిలోకి రాని పోలీస్, ల్యాండ్, పబ్లిక్ ఆర్డర్ అంశాలను డీల్ చేసే చీఫ్ సెక్రటరీ పదవీ కాలం పొడిగించే అధికారం కేంద్రానికి ఉందని పేర్కొంది. ప్రిమా ఫేసియా వ్యూ ఆధారంగా ఆరు నెలల పొడిగింపు నిర్ణయాన్ని తాము తీసుకున్నట్టు తెలిపింది. ఇది చట్ట, రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉందా అనే విషయాన్ని ఐదుగురు సభ్యుల ధర్మాసనం పరిశీలిస్తుందని తెలిపింది. ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నరేష్ కుమార్ పదవీకాలం పరిమిత కాలానికి పొడిగించాలని అనుకుంటున్నట్టు సుప్రీంకోర్టుకు కేంద్రం మంగళవారంనాడు తెలియజేసింది. కొత్త నియామకం జరిపే వరకూ ఇది తాత్కాలికమైన ఏర్పాటు (పదవీకాలం పొడిగింపు) మాత్రమేనని కేంద్రం తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. దీనిపై త్రిసభ్య ధర్మాసనం స్పందిస్తూ, ఏ నిబంధన ప్రకారం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని సొలిసిటర్ జనరల్‌ను ప్రశ్నించింది. ఆ చట్టం ఏమిటో రేపటిలోగా తమ ముందు ఉంచాలని అదేశిస్తూ, చీఫ్ సెక్రటరీ పదవికాలాన్ని మరో 6 నెలల పాటు పొడిగించింది.





## ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం
## దేవరకొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపి రామ్

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్29దేవరకొండ నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి గోపిరామ్ తెలిపారు. దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గం మొత్తంలో 310 పోలింగ్ బూతులకు గాను,31 రూట్లలో ఎన్నికల సామాగ్రిని పంపించమన్నారు. ఈ నేపథ్యంలో చింతపల్లి మండలంలో 42064 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు21,160, స్త్రీలు20,902, థర్డ్ జెండర్స్ 2 వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు చింతపల్లి మండలంలో 50 పోలింగ్ స్టేషన్లు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా 50 మంది ప్రిసైడింగ్ అధికారులు, 50 మంది ఏపీఓలు, 100 మంది ఓపిఓ లు విధులు నిర్వహించనున్నారు. పోలింగ్ కోసం 50 ఈవీఎంలు అందుబాటులో ఉంచామని ఆర్ .ఓ తెలిపారు. మండలంలో 6రూట్లలో 40 ప్రాంతాలలో 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఒక పోలింగ్ స్టేషన్ కు 15 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. అలాగే అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, బయట వీడియో కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి బుధవారం ఈవీఎంలు, ఓటర్ లిస్ట్, ఇతర సామాగ్రిని అందించి, అలాగే ఆయా ప్రాంతాలకు చేరుకునేందుకు వాహనాలను ఏర్పాటు చేశామని తెలిపారు.



## ప్రమాదంలో గాయపడ్డ గల్ఫ్
## కార్మికుడిని ఆదుకున్న తెలంగాణ హెల్పింగ్ హాండ్స్ సంస్థ

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 29జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ధ్యానవేణి శేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా దుబాయ్ వెళ్ళేవాడు.ఈ క్రమంలో గత కొన్ని నెలల క్రితం దుబాయ్ లో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అవడం వల్ల అతని కుడికాలు చాలావరకు డ్యామేజ్ అయింది.దుబాయ్ లో హాస్పిటల్ ఖర్చులు భారం అవ్వడంతో ఇండియాకు రావడం జరిగింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో దురదృష్టం మళ్ళీ అతని వేటాడింది.గత కొన్ని రోజుల క్రితం అతనికి మరల యాక్సిడెంట్ జరిగింది. తలకి కుడి కన్ను పైభాగంలో బలంగా దెబ్బ తగలడం వల్ల లోపల ఉన్న బోన్స్ విరగడం జరిగింది. సర్జరీ కోసం దాదాపు1,50,000 నుండి 2,00000 వరకు ఖర్చు అవుతుంది అని తెలుసుకున్న తెలంగాణ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ గాయపడ్డ శేఖర్ కు పదివేల( 10000 ) రూపాయలు వైద్య ఖర్చుల కోసం ఇవ్వడం జరిగింది. సంస్థ స్థాపకులు, అధ్యక్షులు తాలూకా మల్లేష్ మాట్లాడుతూ ఆపదలో కష్టాల్లో ఉన్నవారికి మనకు తోచిన విధంగా మన వంతు సాయం అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాలూకా మల్లేష్ , ఉపాధ్యక్షులు సామల్ల రంజిత్, మరియు సంస్థ సభ్యులు సిరిపురపు రాకేష్ పాల్గొన్నారు.

## బిర్ల ఐలయ్యాను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



సంస్థాన్ నారా యణపురం. వార్త మిర్రర్ బీఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ దపార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలుపించాలని.ఆయన గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో గెలుస్తుందని అలాగే ఆలేరు లో ఐలయ్య గెలుపు కూడా ఖాయమని ఆలేరు ప్రజలు కోరుకుంటున్నారు.. ఆయన గెలుపును ఎవరు ఆపలేరని ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన అన్నారు..



## నాగారంలో డబ్బుల పంపిణీ
## అడ్డుకున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



నాగారం,వార్త మిర్రర్,నవంబర్29:తెల్లవారితే ఎన్నికలు.మంగళవారం సాయంత్రం వరకు ప్రచారంతో హెూరెత్తించిన మైకులు మూగపోయాయి.గురువారం ఉదయం ఓటరు స్వచ్ఛందంగా ఓటు వేయాలి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ కొందరు అభ్యర్థులు వారి వారి గెలుపు కోసం ఓటర్లకు డబ్బులు ఎరవేస్తున్నారు.బుధవారం మధ్యాహ్నం మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు డబ్బులు పంచుతున్నారని బిఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు.స్థానికులు కాకుండా స్థానికేతర్లు డబ్బులు పంపిణీ చేస్తున్నారన్న సమాచారం అందుకున్న నాగారం మున్సిపల్ చైర్మన్ కౌట్ల చంద్ర రెడ్డి,కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, కౌకుట్ల రాహుల్ రెడ్డిల డబ్బుల పంపిణీ అడ్డుకున్నారు.ఓటర్లకు డబ్బులు పంచుతున్న రవిశంకర్ రెడ్డి అనే వ్యక్తిని పోలీసులకు అప్పగించారు.రవిశంకర్ రెడ్డి వద్ద నుంచి 70 వేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో
## నిర్వహించుకోవాలి ఎన్నికల అధికారి యాస్మిన్ భాష

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి:నవంబర్ 29:జగిత్యాల జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ భాష వివరించారుమంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ నెల 30న జరగనున్న ఎన్నికల ఏర్పాట్లపై వివరించారు జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జగిత్యాల ధర్మపురి కోరుట్ల లో 78 రూట్లలో మొత్తం 785 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు అంతేకాకుండా జిల్లాలో 234 మంది మైక్రో అబ్జర్వర్లతో పాటుగా నిరంతర పర్యవేక్షణ కోసం 992 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు ప్రత్యేకంగా ఈ ఎన్నికలకు సంబంధించి కమ్యూనికేషన్ రూమ్ తో పాటు మీడియా మానిటరింగ్ వెబ్ కాస్టింగ్ విధానంతో పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టరేట్ నుండి నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని వివరించారు. అలాగే హెూం ఓటింగ్ విధానంలో 1141 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు ఇంకా జిల్లాలో ఎన్నికలకు సంబంధించి జిల్లా యంత్రాంగం జిల్లాకు నియమించిన అబ్జర్వర్ల సూచనలతో అవసరమైన అన్ని చర్యలు తీసుకుందని కలెక్టర్ వివరించారు అలాగే జిల్లాలోపోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ బుధవారం కూడా కొనసాగుతుందని అందుకు సంబంధిచిన వారు రిటర్నింగ్ అధికారిని సంప్రదించి పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు 36 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకు సంబంధించి బుధవారం సాయంత్రం కల్లా ఏర్పాట్లు పూర్తికానున్నాయని ఆమె వెల్లడించారు కాగా భారత ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికలకు సంబంధించి రూపొందించిన సి విజిల్ యాప్ కు మంచి స్పందన లభించిందని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కువినియోగించుకోవడానికిఉపయోగపడుతుందని వివరించారు. సి విజిల్ యాప్ తో పాటు 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు కూడా ఎవరైనా ఫోన్ చేయవచ్చునని.. ఎవరి పేరు కూడా బహిర్గతం కాదని తెలిపారుఇదిలా ఉండగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో 161 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని.. అలాగే 10 కంపెనీల కేంద్ర బలగాలతో కూడిన సివిల్ పోలీస్ సిబ్బంది 3000 మంది ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు అలాగే ఎన్నికల ప్రశాంత నిర్వహణలో పోలీసు సిబ్బందితో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కూడా నియామకం చేస్తున్నట్లు తెలిపారు కాగా ఈ ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ల నుండి వాహనాల తనిఖీల ద్వారా ఇతరత్రా తనిఖీల ద్వారా సుమారు రెండు కోట్ల 59 లక్షల రూపాయలు పట్టుకోవడం జరిగిందని వివరించారు ఇదిలా ఉండగా 30న జరగనున్న పోలింగ్ కు సంబంధించి మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేపట్టకుండా అదేవిధంగా బయట నియోజకవర్గాలకు సంబంధించిన వ్యక్తులు మాత్రమే ఉండేలా తగు చర్యలు తీసుకుంటూ బయటి నుంచి వచ్చిన వారిని పంపిస్తున్నామని అలాంటి వారు ఎవరైనాప్పటికీ వారు తరలి వెళ్లాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు ఎన్నికల ప్రశాంత నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో పాటు జిల్లా ఎన్నికల అధికారిణి కలెక్టర్ యస్మిన్ భాష కోరారు



## పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళిన అధికారులు, సిబ్బంది

మిర్యాలగూడ, నవంబర్ 29:-(నవభూమి ప్రతినిధి) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం ఎన్నికల అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రానికి నల్లగొండ, మునుగోడు నియోజకవర్గాలకు చెందిన పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, ఆదర్ పోలింగ్ ఆఫీసర్లు మిర్యాలగూడలోని కేంద్రానికి చేరుకుని ఎన్నికల వీధుల్లో చేరారు. వారికి పోలింగ్ కేంద్రాల్లో బూత్ల వారీగా ఉపయోగించే సామాగ్రి, ఓటర్ల జాబితా, ఇంక్, ఈవీఎం, వివి పాట్, యుఎస్బిలను అప్పగించారు. వారు గంటలపాటు పరిశీలించారు. సంతృప్తి చెందిన అనంతరం మధ్యాహ్నం నుండి 263 పోలింగ్ కేంద్రాలకు రూట్ ఆఫీసర్స్ ముందుండగా రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ బి. చెన్నయ్య పచ్చ జెండా ఊపగా తరలి వెళ్లారు.




## దుబాయ్ బిట్స్ పిలాని లో పరిశోధన
## పత్రాన్ని సమర్పించిన ఓయూ ప్రొఫెసర్ అమీదాబి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 29... దుబాయ్ లోని బిట్స్ పిలానీ వేదికగా ఉస్మానియా విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హమీదాబి తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఓయూలో మైక్రో బయాలజీలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ఆమె పర్యావరణ సుస్థిరత %--% కొత్త నమూనాలు, అభివృద్ధి అనే అంశంపై ఈ నెల 26 నుంచి 29 వరకు దుబాయ్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యారు. "మల్టీ ఫంక్షనల్ మైక్రోబియల్ సర్ఫ్యాక్టెంట్స్ ఫర్ సస్టైనబుల్ ఆగ్రో %--% ఫుడ్ ఇండస్ట్రీ" అనే అంశంపై తాను చేసిన పరిశోధనపై ప్రసంగించారు. యూఏఈ, భారత్, అమెరికా, కెనడా, ఉజ్బెకిస్తాన్, మొరాకో తదితర దేశాల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. వాతావరణ మార్పు, ఆహార భద్రత, నీటి నిర్వహణ, ముడి చమురు కాలుష్యాన్ని తగ్గించటం సహా ఆయా అంశాలపై అకాడమిక్, పరిశ్రమ నిపుణులు చర్చించారు. డాక్టర్ హమీదాబీ దుబాయ్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధనా పత్రం సమర్పించటం పట్ల ఓయూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్, రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు.



## గ్రామ నర్సరీలను పరిశీలించిన ఎంపీఓ పద్మావతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 29 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో బుధవారం రోజు గ్రామ నర్సరీనీ పరిశీలించిన మండల పరిషత్ అధికారిణి జులూరు పద్మావతి.ఆమె గ్రామ పంచాయతీ కార్యదర్శికి, ఏఫ్ఏకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి, కూలీలకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎన్నికల సంబంధించిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. వీరితోపాటు ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఉక్కుర్తి రమేష్,ఏఫ్ఏ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి గౌడ్, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మీకు ఓటర్ స్లిప్ అందలేదా?.. ఈ యాప్ నుంచి పొందొచ్చు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 29 : అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో ఓటర్లకు స్లిప్పుల పంపిణీ ముమ్మరంగా జరుగుతున్నది. దాదాపు సగానికిపైగా ఓటర్లకు అందించినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ రెండు రోజుల క్రితం మీడియాకు వెల్లడించారు. నేటిలోగా మొత్తం 3.26 కోట్ల మందికి పంపిణీ చేస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఫిజికల్‌గా ఓటర్ స్లిప్పులను అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల (%దీూా%)కు బాధ్యతలు అప్పజెప్పినట్లు వివరణ ఇచ్చారు. కానీ చాలా మంది కి ఓటర్ స్లిప్పులు అందలేదనే ఫిర్యాదు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సంబంధితబిఎల్ఓ(%దీూా%)మొబైల్ నెంబర్ తెలిస్తే ఫోన్ చేసి వారి నుంచి పొందే అవకాశమున్నది. అందకపోతే ఏం చేయాలి?ఓటర్ స్లిప్పులు ఎన్నికల సిబ్బంది నుంచి అందకపోతే ఆన్‌లైన్ ద్వారా, మొబైల్ యాప్ ద్వారా, హెల్ప్ లైన్ నెంబర్ ద్వారా, మొబైల్‌ఎస్ఎంఎస్(%ూమీ%)ద్వారా పొందడానికి ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది. ఒకవేళ ఫిజికల్ లేదా డిజిటల్ ఓటర్ స్లిప్ లేకపోయినా నేరుగా పోలింగ్ బూత్‌కు వెళ్లి చెక్ చేసుకోవచ్చు. అదే పోలింగ్ కేంద్రంలో పేరు ఉన్నట్లయితే గుర్తింపు కార్డును చూపి ఓటేయవచ్చు. లేదంటే ఈ పద్ధతుల్లో ఓటర్ స్లిప్‌ను లేదా వివరాలను పొందే వెసులుబాటు ఉన్నది. "ఒక్క మెసేజ్‌తో.."ఓటరు గుర్తింపు కార్డు నెంబర్‌ను టైప్ చేసి 1950 లేదా 9211728082 అనే నెంబర్‌కు %ూమీ% పంపితే వివరాలు వస్తాయి. "ఆన్‌లైన్‌లో అయితే.." అనే వెబ్‌సైట్‌లో సెర్చ్ యువర్ నేమ్–అసెంబ్లీ–ఓటర్స్ సర్వీస్ పోర్టల్ మెనూ ద్వారా ఓటరు గుర్తింపు కార్డు లేదా మొబైల్ నెంబర్ లేదా పేరును ఇవ్వడం ద్వారా ఏ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేయవచ్చో తెలుసుకోవడంతో పాటు డిజిటల్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అనే వెబ్‌సైట్ ద్వారా ఇవే వివరాలను పొందుపర్చి ఓటర్ డిజిటల్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. "ఇలా కూడా పొందచ్చు" అనే వెబ్‌సైట్‌లో సెర్చ్ ఇన్ ఎలక్టోరల్ రోల్ అనే ఆప్షన్‌ను సెలెక్టు చేసి వ్యక్తుల వివరాలను పొందుపర్చడం ద్వారా కూడా తెలుసుకోవచ్చు. అనే వెబ్‌సైట్‌లో ఆఫీసర్స్ డీటెయిల్స్ – బూత్ లెవల్ ఆఫీసర్స్ డీటెయిల్స్ అనే ఆప్షన్ ద్వారా జిల్లా, నియోజకవర్గం, అక్కడి పోలింగ్ కేంద్రాల వారీగా బిఎల్ఓ(%దీూా%)ల ఫోన్ నెంబర్లను తెలుసుకుని వారికి ఫోన్ చేసి బూత్ నెంబర్ వివరాలను పొందొచ్చు. లేదా అనే వెబ్‌సైట్ ద్వారా జిల్లా, నియోజకవర్గం వివరాలను పొందుపర్చిబిఎల్ఓ(%దీూా%)ల ఫోన్ నెంబర్లను తెలుసుకోవచ్చు. "టోల్–ఫ్రీ నెంబర్ ద్వారా.."కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో 24 గంటలూ పని చేసే హెల్ప్ లైన్ (టోల్–ఫ్రీ) నెంబర్ 1950కి ఫోన్ చేసి ఓటర్ల వివరాలను లేదా ఓటరు గుర్తింపు కార్డు నెంబర్‌ను తెలియ జేయడం ద్వారా కూడా పోలింగ్ కేంద్రం, బూత్, నెంబర్ తదితరాలను పొందవచ్చు."మెయిల్ ద్వారా..'ఎన్నికల సంఘానికి మెయిల్ (%ఎశీఎజూశ్రీఖఱఅ్‌ంఏవఎఱ.స్త్రశీజ.ఱఅ%) ద్వారా కూడా మన గ్రీవెన్స్ (ఫిర్యాదు)ను ఇచ్చి పోలింగ్ బూత్ వివరాలను తిరిగి మెయిల్ ద్వారానే పొందవచ్చు. "మొబైల్ యాప్‌తో.."ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఐఓఎస్ వినియోగదారులు యాప్ స్టోర్ నుంచి ఓటర్ హెల్ప్ లైన్ యాప్ అనే అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వివరాలను ఇవ్వడం ద్వారా ఏ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఓటు వేయవచ్చో తెలుసుకోవచ్చు....



## గుండ్లబావి గ్రామ మాజీ ఉప సర్పంచ్
## కుమారుడి వివాహనికి హాజరైన జడ్పీ చైర్మన్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 29 : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ టౌన్ ఎస్ఎంఆర్ కన్వెన్షన్ లో గుండ్ల బావి గ్రామ మాజీ ఉపసర్పంచ్ భీమిడి వెంకట్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మేకల దేవేందర్ రెడ్డి, భీమిడి వెంకట్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సామాగ్రి పంపిణీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ కర్ణన్

మిర్యాలగూడ, నవంబర్ 29:- ( వార్త మిర్రర్ ) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ పరిశీలించారు. కేంద్రంలో అన్ని రూట్ల కౌంటర్లను ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఎన్నికల అధికారులు, సిబ్బందికి అన్ని ఐటమ్స్ వచ్చాయా లేదా అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు చేస్తున్న ఏర్పాట్లను పర్యవేక్షించాలని రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి. చెన్నయ్యను కోరారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఈనెల 30న జరుగనున్న పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేశామని, జిల్లాలో 526 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని సాయుధ బలగాలతో పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో 14,000 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట నోడల్ అధికారి వెంకటరమణ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్లు హరిబాబు, ఎండి. జమీరుద్దిన్ లున్నారు.

## సద్దుమణిగిన ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 29 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలంలో ఎన్నికల ప్రచారాల సందడి మంగళవారం సాయంత్రం ముగిసింది. బుధవారం రోజు మైకుల సప్పుడ్లు లేవు, డప్పుల మోతలు లేవు,పార్టీలకు సంబంధించిన నాయకుల హడావుడి లేదు. నిశ్శబ్దం అవరించినదా అన్నట్లుగా మారిన ఎన్నికల చివరి ఘట్టం. గురువారం ఉదయం నుంచి ఓటర్ల జాతర సాగనుందా.



## ఎన్నికల నిర్వహణకు పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు పరిశీలకులు

మిర్యాలగూడ, నవంబర్ 29:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర పోలీసు పరిశీలకులు, మధ్యప్రదేశ్ డిఐజి వినయ్ ఖన్నా పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రంలో ఎన్నికల బందోబస్తుకు సిద్ధమైన పోలీసు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారా లేదా అడిగి తెలుసుకున్నారు. విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. మిర్యాలగూడ పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ నియోజకవర్గాల్లో పటిష్ట పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. డిఆర్సీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో 6 కంపెనీల ఐటీబీపీ బలగాలను 720 మంది సిబ్బందితో పాటు 387 సివిల్ పోలీసులు బందోబస్త్ లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. వీరితో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ యాక్షన్ టీంలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. 30రూట్లలో వాహనాలకు వైర్లెస్ సెట్లతో నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేసి ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు సాయుధ బలగాలు గస్తీ ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఎలాంటి ప్రచారం చేయకూడదని, అన్ని పోలింగ్ స్టేషన్ల లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని కోరారు.



## మొగిలి వారి వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులని ఆశీర్వదించిన అడిషనల్ పి.పి ఆలేటి యాదగిరి-మొగిలి లక్ష్మణ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికర్మంఘాట్ ఎస్ కన్వెన్షన్ హాల్లో మొగిలి వారి వివాహ మహోత్సవంలో పాల్గొని సందీప్ సాగర్ శ్రీలేఖ నూతన దంపతులను ఆశీర్వదించిన అడిషనల్ పీ.పీ ఆలేటి యాదగిరి సాగర్ మొగిలి లక్ష్మణ్ సాగర్ యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ కల్లెట్ల నర్సింగ్ సాగర్ శ్రీనివాస్ రెడ్డి గోవింద్ రెడ్డి దుర్గాప్రసాద్ యాదవ్ జంగయ్య సాగర్ దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభకార్యం లో పాల్గొన్నారు






## మునుగోడు నియోజకవర్గంలో భారీ బెట్టింగులు

### కోమటిరెడ్డి- కోసుకుంట్ల పైనే కాయ్ రాజా కాయ్

### 500 నుంచి 50 వేలు లక్ష చేరుకున్న బెట్టింగులు

### ఐపీఎల్ మ్యాచ్ లను మించిన బెట్టింగ్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హైదరాబాదులో కూడా మునుగోడే టార్గెట్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉన్నా మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై మునుగోడు నియోజకవర్గంలోనే కాక ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హైదరాబాద్ లో కూడా భారీ బెట్టింగులు నడుస్తున్నాయని తెలుస్తుంది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుపై కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు పై 500 రూపాయల నుంచి 50 వేలు లక్ష వరకు బెట్టింగులు నడుస్తున్నాయి "బెట్టింగ్ యాప్" వర్గాలు కూడా మునుగోడుపై లక్షల పైనే బెట్టింగులకు అవకాశాలు కల్పిస్తున్నాయి దీంతో ఐపీఎల్ మ్యాచ్ లను కూడా మించిపోయిన మునుగోడు నియోజకవర్గ బెట్టింగ్ రాయులు రేపు 3 తారీకు ఏ పార్టీ అభ్యర్థి ములుగుతాడో వారితోపాటు లక్షలాదిమంది బెట్టింగ్ రాయులు రోడ్డున పడతారని విశ్లేషకులు తెలుపుతున్నారు మునుగోడు ఉప ఎన్నిక ల నుంచి మునుగోడు నియోజకవర్గం రాష్ట్రంలో గుర్తింపు పొందింది ఈ ఎన్నికల్లో కూడా బెట్టింగ్ రాయుళ్ల దృష్టి మునుగోడు పైనే పడింది కోట్లకు పైగానే బెట్టింగులు నడుస్తున్నాయి అనేది అర్థమవుతూనే ఉంది మునుగోడు నియోజకవర్గంలో రేపటి గెలుపోటములు ఎలా ఉన్నా బెట్టింగ్ రాయుల్లా పరిస్థితి ఎలా ఉంటుందో ఊహకు అందని విషయం.!

## రేపు జరగబోవు ఎన్నికలకు భారీ బందోబస్తు

### రెండు వేలకు పైగా పోలీసు బలగాల రాక.లి ప్రత్యేకమైన వ్యూహంతో

### కదులుతున్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐ పి ఎస్



ములుగు, నవంబర్, 29, ( వార్త మిర్రర్ ) రేపు జరగబోవు తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సజావుగా సాగేలా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ తగు అన్ని చర్యలను చేపట్టారు. ములుగు జిల్లాకు ఇప్పటికే సెంట్రల్ అర్మడ్ పోలీస్ ఫోర్స్ బలగాలు 19 కంపెనీలలో 1300 మంది వీచ్చేసారు. జిల్లా పోలీసు విభాగంలో 650 మంది చతిస్గడ్ రాష్టం నుండి హెూంగార్డ్స్ ను 300 మందిని ఇతర డిపార్ట్మెంట్స్ నుండి 78 మందిని ఎలక్షన్ విధులకు కేటాయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - ములుగు జిల్లాలో 307 పోలింగ్ కేంద్రాలు 202 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయని వీటిలో సాధారణ,సమస్యత్మక మరియు మావోయిస్టులచే హాని ఉన్న పోలింగ్ కేంద్రాలు గా విభజించామని దానికి అనుగుణంగా భద్రత చర్యలు చేపట్టామని తెలియచేసారు. ములుగు జిల్లా లో వామపక్ష తీవ్రవాద ప్రాబల్యం ఎక్కువగా ఉన్నందున ఎన్నికలలో ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్తున్నామని మావోయిస్టు హాని ఉన్న పోలింగ్ కేంద్రాల చుట్టూ మూడంచల భద్రత వ్యవస్థ పొందుపరిచామని దీనిలో భాగంగా గ్రేహౌండ్స్ పార్టీ,జిల్లా స్పెషల్ పార్టీ, సెంట్రల్ అర్మడ్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ల చే గస్తీ నిర్వహిస్తున్నామని తెలియచేసారు.మారు మూల గ్రామాలలో అటవీ ప్రాంతాలలో ఈవీఎంల తరలింపులో భాగంగా ఎటువంటి ఆటంకం రాకుండా రోడ్డు ఓపెనింగ్ పార్టీలచే విస్తృత తనిఖీలు చేపట్టామని వాటితో పాటు ఆకస్మిక వాహనాల తనిఖీ, బైక్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా స్ట్రైకింగ్ ఫోర్సు 10 టీములుగా విభజించామని వీటిలో భాగంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీం తో పాటు అనుకోని సంఘటన సంభవిస్తే దాన్ని ప్రతిఘటించేలా క్విక్ రియాక్షన్ టీం ను ఏర్పాటు చేశామని ఇప్పటికే ప్రతి ఒక్క టీం తమ తమ స్థానాలలో విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలియజేశారు.



## రాయికల్ మండలం జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ సమితి ఆవిర్భావం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29రాయికల్ మండలం జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ సమితి ఆవిర్భావం బుదవారం రాయికల్ మండల పరిషత్ ముందు జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ లు భూస మధుసూధన్,ముంజ ధర్మపురి కినివాళలర్పించారు.అనంతరం సీనియర్ జర్నలిస్టు లు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కలిసికట్టుగా పోరాడాలని,మన హక్కుల కోసం సంఘటితం కావాలని సూచించారు.నిత్యం ప్రజా సంక్షేమం కోసం,ప్రజా సమస్యల కోసం పాటు పడుతూ తమ జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడే నాయకుల కోసం పని చేయాలని తీర్మానించారు.జర్నలిజం అనే వృత్తి కత్తి మీద సాము లాంటిది అని,ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ,తన కుటుంబం కోసం పాటు పడాలని,జర్నలిస్టుల సేవలు గుర్తించే నాయకులకు తమ మద్దతు ఉంటుందని సభ్యులు తీర్మానించారు.జర్నలిస్టుల సంక్షేమం,అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడాలని సభ్యులు తీర్మానించారు. గల్లీ లీడర్ ని డిల్లీ నాయకుడిగా చేసేది జర్నలిస్ట్ అని,డిల్లీ లీడర్ ను సైతం గల్లీ లో నిలబడకుండా చేసేది కూడా జర్నలిస్టు అని, జర్నలిస్టు ల ఆత్మ గౌరవాన్ని కించపరిస్తే ఎవరిని వదల కూడదని జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు తీర్మానించారు.డిసెంబర్ 2 న రాయికల్ మండలం జర్నలిస్టుల నూతన ఐక్య కార్యాచరణ సమితి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,జర్నలిస్టులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఐక్య కార్యాచరణ సమితి నాయకులు సింగిడి శంకరయ్య, వాసరి రవి, ఎండీ ముజఫర్,మచ్చ శేఖర్,సింగని శ్యామ్ సుందర్,చంద్ర శేఖర్,ముత్యపు రాజు రెడ్డి,కడకుంట్ల జగదీశ్వర్,చింతకుంట సాయికుమార్,సురేష్, తిరుమల శంకర్, లింబాద్రీ, లక్ష్మణ్,మహేష్,గంగాధర్,రాజు,రంజిత్, కనిగారపు లక్ష్మణ్, రాజేష్,మల్లేష్,శ్రీనివాస్,35 మంది మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కేసు నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29రాయికల్ పట్టణంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి బుధవారం పగలు సమయంలో ఓటర్లకు భోజనాలు ఏర్పాటు చేసిన సాయి క్యాటరింగ్ అనుపురం చిన్న లింబాద్రి మరియు మ్యాకల కాంతారావు అనే వ్యక్తుల పై ప్లైయింగ్ స్క్వాడ్ టీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.




## ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు తెల్లారి సెలవు ప్రకటించాలని అడిషనల్ కలెక్టర్ జి వీరారెడ్డికి జీటీఏ తరపున వినతిపత్రం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 29 : యాదాద్రి భువనగిరి జిల్లాలో తేదీ:30 నవంబరు 2023 అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు ఎన్నికల తెల్లారి అనగా తేదీ : 01 డిసెంబర్ 2023 శుక్రవారం రోజున సెలవు ప్రకటించాలని యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి వీరారెడ్డికి జీటీఏ యాదాద్రి జిల్లా శాఖ తరుపున జిల్లా అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి ఆధ్వర్యలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.కార్యక్రమంలో శ్రీధర్, వెంకటేశ్వర్లు,చందూలాల్, వకుళ, సవిత,మొదలగు వారు పాల్గొన్నారు.

## ముగిసిన సీనియర్ జర్నలిస్ట్ ధర్మపురి ప్రస్థానం

### తొలితరం ఉద్యమకారుడు విద్యావేత్త, జర్నలిస్ట్

### చివరి దశలో అన్నీ కష్టాలే



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29రాయికల్ పట్టణానికి చెందిన ముంజ ధర్మపురి గౌడ్ ప్రస్థానం గ్రామ అభివృద్ధి ఉద్యమాల తోనే ప్రారంభమైంది ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు బస్సులకు కోసం 90వ దశకంలోనే ఉద్యమించిన ఆయన ప్రజా ఉద్యమకారులు,అనంతరం శారద విద్యాలయాన్ని స్థాపించి వేలాదిమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసి విద్యావేత్తగా పేరు తెచ్చుకున్నారు కాలక్రమేన విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు పోటీని తట్టుకోలేక విద్యాలయాన్ని మూసివేశారు, ఒకవైపు పాఠశాల నడిపిస్తూనే పలు వార్తా పత్రికల విలేఖరిగా పనిచేస్తూ ప్రజలకు దగ్గరయ్యారు, వార్తలలో వివక్ష చూపించకుండ అందరి వార్తలు కవర్ చేస్తూ పిలిచినా పిలవకున్న వారి వార్తలకు ప్రాధాన్యత ఇస్తూప్రజావిలేఖరి గా మంచి పేరు సంపాదించుకున్నారు. గల్లీ లీడర్లను ప్రజా ప్రతినిధులుగా మార్చే క్రమంలో అనేకమందికి సార్ అక్షరం మార్గదర్శనంగా మారిందిఅన్నం పెట్టిన వాడికే సున్నం పెట్టినట్లూ ఆయనను కొందరు అవసరానికి వాడుకొని వదిలేశారు కాలక్రమంలో జర్నలిజంలో వచ్చిన మార్పులతో పాటువేగంగా సోషల్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా వ్యాప్తి వయస్సు భారం ఆర్థిక ఇబ్బందులు ఆయనను వెంటాడాయి, కుటుంబ సమస్యలతో సతమతమయ్యారు చివరి అంకంలో మానసిక ఒత్తిడికి లోనై హఠాత్తుగా గుండెపోటు వచ్చి చికిత్స జరుగుతుండగా మరణించారు,ఆయన మరణంరాయికల్ మండల జర్నలిజానికి తీరనిలోటుగా మారింది ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ ధర్మపురి సార్ నిరుపేద ఎలాంటి ఆస్తులు లేవు కేవలం ఇల్లు తప్ప దానిని కూడా విక్రయించేందుకు అనేకసార్లు ప్రయత్నించారు, ప్రభుత్వాలు స్పందించి ఆయన కుటుంబానికి 20 లక్షల ఆర్థిక సహాయంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని జర్నలిస్టు సంఘాల నాయకులు , ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.



## ఎన్నికల నిబంధనలు ఉల్లహంఘించిన వారి పై కేసులు నమోదు చేస్తామన్నారు ప్లైయింగ్ స్క్వైడ్ ఆఫీసర్ నరసింరావు


వార్త మిర్రర్ యాదగిరిగుట్ట నవంబర్ 29.ఎన్నకల నిబంధనలు ఉల్లఘించి మద్యం కానీ డబ్బుల పంపిణి చేస్తూ దొరికిన వాహనాలు తనిఖీ చేసే సమయంలో ఎటువంటి ఆధారంలేని డబ్బు లు దొరికిన ఆ డబ్బులు సీజ్ చేస్తూ అటువంటి వాహనాలు సీజ్ చేస్తామని ఎన్నికల నిబంధన ల ప్రకారం కేసులు నమోదు చేస్తామని ప్లైయింగ్ స్కవెడ్ ఆఫీసర్ నర్సింహారావు గారు అన్నారు. ఈ తనిఖీ లో బి స్వామి మరియు రాజు ఉద్దీఫ్ నలుగురు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోంచుకోవాలి:కలెక్టర్ గౌతం

### రేపే పోలింగ్ డే ఓటు వేయడం మన బాధ్యత



పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్,నవంబర్29:గురువారం రోజున రాష్ట్ర శాసన సభకు జరిగే ఎన్నికలకు ఓటర్లు నిర్భయంగా,నిష్పక్షపాతంగా,స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్నీ ఏర్పాట్లు చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళి అమలులో బాగంగా జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు వేయాలని,దేశ పౌరులుగా ఏన్నికల్లో ఓటు హక్కుని వినియోగించుకోవడం మన బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ పిలుపునిచ్చారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటుకు సంబంధించిన వివరాలను తెలుసుకోడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓటరు ఇన్ ఫర్మేషన్ స్లిప్ ఓటరుకు అవగాహన కల్పించడానికి మాత్రమే పనిచేస్తుందని,ఎపిక్ కార్డు కాకుండా 12రకాల ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డులలో ఎదో ఒకటి ఓటరు పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యత పై విస్తృతంగా అవగాహన కల్పించామని,ఓటరు కార్డు స్లిప్పులు లేకపోయినా ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని తీసుకుని వెళ్లి ఓటు వేయాలని కోరారు.నవంబర్ 30వ తేదీ గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ కొనసాగుతుందని, నిర్ణీత సమయంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అందరికీ ఓటు వేసేందుకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు.పోలింగ్ ముగిసే వరకూ సైలెంట్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.జిల్లాలోని మేడ్చల్,మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్,కూకట్ పల్లి,ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని,ప్రతి పౌరుడు ఓటు వేయడం మరువొద్దని కోరారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉందన్నారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నిరంతరం పనిచేసే హెల్ప్ లైన్ 1950 నెంబరు ద్వారా కానీ, %ఘఘ.జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ, ఘఘ.ఎవశీవశ్రీవఅస్త్రుఱఖ.అఱఎ.ఱఅ% వెబ్ సైట్ల ద్వారా ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఐఓఎస్ వినియోగదారులు యాప్ స్టోర్ నుంచి ఓటరు హెల్ప్ లైన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని తమ పోలింగ్ కేంద్రం, బూత్ నెంబర్ తదితర వివరాలు తెలుసుకోవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు.



## ఐబీఎస్ కాలేజీలో డిసెంబర్ 1 నుండి స్పోర్ట్స్ మీట్

శంకర్‌పల్లి: నవంబర్ 29: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఐబీఎస్ కాలేజ్ వేదికగా జాతీయ స్పోర్ట్స్ మీట్ డిసెంబర్ 1 నుండి 3వ తారీఖు వరకు కొనసాగనుందని కాలేజీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 కు పైగా విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు. దీనికి సంబంధించిన ఏర్పాట్ల పై కసరత్తు చేస్తున్నట్లుగా స్పోర్ట్ మీట్ సిబ్బంది మరోవైపు వివిధ దేశాల నుండి సైతం పలువురు క్రీడాకారులు పాల్గొననున్నారు.

# నాడు కేసీఆర్‌ను కాపాడింది మీరే

## ఆయన్ను రక్షించి ప్రజల ఆకాంక్షలను సజీవంగా ఉంచారు

## స్వరాష్ట్రాన్ని సాకారం చేసేందుకు నిమ్స్ డాక్టర్లు చేసిన కృషి చిరస్మరణీయం

## 2009లో కేసీఆర్ ఆమరణ దీక్ష సందర్భంలో సేవలందించిన వైద్య బృందానికి కేటీఆర్ సన్మానం



హైదరాబాద్: దీక్షాదివస్ సందర్భంగా తెలంగాణ సాధన కోసం 2009లో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసినప్పుడు వైద్య సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల బృందం నాటి సంఘటనలు, అప్పటి భావోద్వేగాలను నెమరు వేసుకున్నారు. 11 రోజులపాటు కేసీఆర్ ఆరోగ్యానికి సంబంధించి ఆందోళన చెందామని ఆయన ప్రాణానికి ముప్పు కలుగుతుందన్న భయాందోళన తమను వెంటాడేదన్నారు. ఒకవైపు సీఎం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే మరో వైపు అప్పటి ప్రభుత్వ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, కేంద్ర ప్రభుత్వ పెద్దల నుంచి వచ్చిన అనేక రకాల ఒత్తిడిలను తట్టుకోవడం తమకు ఒక సవాలుగా ఉండేదని గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ ఏడు రోజుల తర్వాత కూడా తమ నిరాహార దీక్షను కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నప్పుడు ఆయన ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందేమోనని భయం కలిగిందన్నారు. అయితే ఆయన శారీరకంగా పూర్తిస్థాయిలో బలహీనంగా మారినా, ఆరోజు తన దీక్ష కొనసాగించే ముందు మానసికంగా అత్యంత దృఢంగా ఉండడంతోనే అన్ని రోజులు దీక్ష కొనసాగించగలిగారని ఆ నాటి పరిస్థితులను గుర్తుకు తెచ్చారు.

**మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది**

కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష సందర్భంగా నిమ్స్ వైద్య బృందం అందించిన సేవలకు తమ కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందని కేటీ రామారావు భావోద్వేగంతో అన్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను కాపాడుకుంటూనే మరోవైపు కుటుంబ సభ్యులుగా కేసీఆర్ ఆరోగ్యం పట్ల తమకు ఆందోళన ఉండేదన్నారు. ఆయన పట్టుదల, మొండితనం వల్లనే నిరాహార దీక్షను కొనసాగించగలిగారని చెప్పారు. అయితే ఒక కుటుంబ సభ్యుడిగా అనేక సందర్భాల్లో ఆందోళనకు గురైనప్పుడు నిమ్స్ వైద్య బృందం అందించిన మనోధైర్యం ఎప్పటికీ మరువలేమన్నారు. అత్యంత సంక్లిష్టమైన సంక్షోభ సమయంలో తమ కుటుంబానికి అండగా ఉండడమే కాకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సజీవంగా నిలిపి స్వరాష్ట్రాన్ని సాకారం చేసేందుకు సహకరించిన వైద్య బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపి వారిని సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.



## చిత్ర పరిమళం..!పచ్చనోటు...
## ఒక్కరోజు మందుకీ, ముక్కకీ పనికొస్తుంది.!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఈరోజు ఎన్నికలు మీరు వేస్తున్న ఓటు నేటి ముక్కకి మందుకి ఆశపడితే నీ ఓటు.అయిదేళ్ళు నిన్ను....బాగా చూసుకుంటుంది. నిత్యం కాపాడుకుంటుంది జర సోచ్..మేరే భాయ్..!! ఎన్నికల్లో ఖర్చు పెట్టి ప్రతి అభ్యర్థి ఆస్తులమ్ముకుని అప్పుచేసి మీ ఓట్ల కోసం ఎన్నో తంటాలు పడి మీకు అందజేస్తున్నారు గెలిస్తే గెలిచినవాడు సమకూర్చడంలోనే ఉంటాడు ప్రభుత్వ నిధుల్లో కోట నిధుల్లో వేసే రోడ్లు కమ్యూనిటీ హాల్ ప్రతి అభివృద్ధిలో పోగొట్టుకున్న డబ్బుని కూడ గట్టుకునే పనిలో ఉంటాడు తప్పు వాడిది కాదు.!ఓటుకు డబ్బు తీసుకున్న మనది తప్పు ఏ విషయంలోనైనా ఓటు వేయమని ప్రతి పార్టీ ఉదాహరణకు మూడు పార్టీలు ఉంటే ముగ్గురి దగ్గర డబ్బు తీసుకొని ఒకరికి ఓటు వేయడం ప్రజల తప్పు ప్రజలకు సేవ చేయడం వాడికి ఇంకా తప్పు డబ్బు తీసుకొని ఓటు వేసిన మనకు వాడు సేవ చేయడం అనేది ఉండదు ఆదాయ మార్గాలు నియోజకవర్గంలో చూసుకొని మనకు పెట్టిన ఖర్చుని వాడు భర్తీ చేయడానికి "కబ్జాలు చేయడం" భూములు లాక్కోవడం" ఏదైనా చేయవచ్చు "ఎమ్మెల్యే గా గెలిచి చేసిన ప్రతి తప్పుల పాపంలో మన వాటా ఉంటుందని గుర్తుంచుకోవాలి.!

**యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్**



## మాకు డబ్బులు పంచలేదని ఆగ్రహిస్తూ
### మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట మహిళల ఆందోళన

మిర్యాలగూడ, నవంబర్ 29, (వార్త మిర్రర్ ) మేమేం పాపం చేశాం... రోజు కూలీ చేసుకునే కూలీలం... కక్షగట్టి మా మూడు బజార్లకు డబ్బులు పంపిణీ చేయలేదంటూ ఆగ్రహిస్తూ బుధవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట 36, 38 వార్డులకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆందోళన చేపట్టారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అధికార బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఓటుకు వెయ్యి చొప్పున ఎన్నికల ప్రచార ముగింపుకు ముందు రోజు నుండి పంపిణీ చేస్తున్నారని... 36, 38 వార్డులలో సుందర్ నగర్ చెందిన కొన్ని బజార్లకు వార్డు ఇన్చార్జిలు డబ్బులు పంపిణీ చేయలేదని చుట్టుపక్కల అందరికీ ఇచ్చి తమకు మాత్రం ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తాము రేక్కాడితే గానీ డొక్కాడని కూలీలమని ఏ పార్టీ వారు పిలిచినా ఊరేగింపులకు వెళ్లామని వాటిని సాకుగా చూపి సాక్షాత్తు మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్ మీకు డబ్బులు ఇవ్వద్దంటూ చెప్పారని వార్డు ఇన్చార్జిలు చెబుతున్నారని, ఇదెక్కడి అన్యాయం అంటూ ఆగ్రహిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు వారిని అక్కడ నుంచి పంపించి వేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో 70 శాతం మంది ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బులు పంపిణీ తో పాటు క్వాటరు మందు బాటిలను అందజేస్తున్నట్లు సమాచారం.



## పోలింగ్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ భారతి హెూళికేరి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 29రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హెూళీ కేరి,రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహన్ ఐపిఎస్ గురువారం నాడు జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇబ్రహింపట్నం సివిఆర్ కళాశాలలోని భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భద్రత మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టుగా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఎలక్షన్ కేంద్రాల చుట్టు ప్రక్కల 144 సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు. ప్రజలు అవసరం లేకుండా వీధుల్లో గుంపులుగా ఉండడం నిషేధించినట్టు, అవసరమైన చోట చెక్ పోస్టులను ఏర్పాటు చేసామన్నరు. అక్రమ నగదు తరలింపును అడ్డుకోవడానికి పలు చర్యలు తీసుకుంటున్నట్టు కమిషనర్ తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక పోలీస్ స్టేషన్లో ప్రత్యేక భద్రత సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ జోన్ డీసీపీ సాయిశ్రీతో పాటు ఇతర అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.

## ఓటుతో ఉద్యమించుదాం
### దాసు సురేశ్ , అధ్యక్షుడు- బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : స్వాతంత్రానికి పూర్వం టాక్స్ పేయర్లకు మాత్రమే అందుబాటులో ఓటు హక్కు ఉండేది .ఓటు హక్కును ప్రతీ వయోజనుడికి అందుబాటులోకి తీసుకురావడానికి అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. తెలంగాణ ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయిం చుకునే సమయం ఆసన్నమయ్యిందనీ, యువతీ యువకులు తప్పక తమ ఓటుహక్కును వినియో గించుకొని ఓటింగ్ శాతాన్ని పూర్తి స్థాయిలో పెంచి మూడు తరాలుగా తెలంగాణ ప్రజలు ఆకాంక్షిస్తున్న స్వేచ్ఛను సాధించి ప్రజాస్వామిక తెలంగాణకు సాక్షీభూతం అవ్వాలని పిలుపునిచ్చారు..



## నేడు చింతమడకకు కేసీఆర్
### స్వగ్రామంలో ఓటు వేయనున్న సీఎం
### పార్టీ పోలింగ్ సన్నద్ధతపై ఫామ్‌హౌస్ నుంచి సమీక్ష

హైదరాబాద్/ సిద్దిపేట రూరల్: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గురువారం సిద్దిపేట నియోజకవర్గంలోని తన స్వగ్రామం చింతమడకలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కేసీఆర్ దంపతులు ఉదయం 10 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకుంటారు. గ్రామ పాఠశాలలోని 13వ బూత్‌లో ఓటు వేస్తారు. ఆ తర్వాత సీఎం తిరిగి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు చేరుకుని పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు ఖైరతాబాద్, మంత్రి హరీశ్‌రావు సిద్దిపేట భారత్‌నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటారు. సీఎం చింతమడకకు వస్తున్న క్రమంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టామని సీపీ శ్వేత తెలిపారు.

**అభ్యర్థులకు, నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియడం, బుధవారం 'సైలెన్స్ పీరియడ్' కావడంతో గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ, అందుకు సంబంధించి పార్టీ పరంగా ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు దృష్టి సారించారు. పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి పోలింగ్ కోసం పార్టీ సన్నద్ధతపై ఆరా తీశారు. కొందరు పార్టీ అభ్యర్థులు, నేతలతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రచార సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిపై నిఘా వర్గాలు, వివిధ సంస్థల నుంచి అందిన నివేదికలను పరిశీలించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. చివరి ఓటు పోలయ్యేంత వరకు పార్టీ పోలింగ్ ఏజెంట్లు బూత్‌లలోనే ఉండేలా చూసుకోవాలని, పార్టీ అనుకూల ఓటరు బూత్‌కు వెళ్లేలా పార్టీ కేడర్ దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు.



## చరవణి సామాజిక మాధ్యమాల ద్వారా ఎవరైనా ప్రచారం నిర్వహిస్తే చట్ట ప్రకారంనేరంగా పరిగణింపబడుతుంది
### ::: ఎస్పి సన్ ప్రీతిసింగ్

వార్త మిర్రర్ :జగిత్యాల జిల్లాప్రతినిధి : నవంబర్ 29:ఎన్నికల ప్రచారానికి సంబంధించి రేపు సాయంత్రం 5 గంటల వరకు ఏదైనా రాజకీయ పార్టీ వారు లేదు ఇతర వ్యక్తులు వారికి సంబంధించిన పార్టీకి ఓటు వేయాలని బల్క్ ఎస్ఎం ఎస్ ద్వారా గాని ఫోన్ కాల్స్ ద్వారా గాని మరె ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా గాని ప్రచారం చేస్తే ఎన్నికల నియమావళి ప్రకారం నేరంగా పరిగణించబడుతుంది ఇట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ తెలిపారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి ఈ యొక్క బల్క్ ఎస్ ఎం ఎస్ ల ద్వారా గాని సామాజిక మాధ్యమాల ద్వారా గాని ఎవరైనా ప్రచారం చేస్తే పోలీస్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8712656811 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవలసిందిగా ఎస్పీ సూచించారు



## నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఓటు వజ్రాయుధం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకొన్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. ఓటు హక్కు పవిత్రమైనది, పరిపాలన విధానానికి ఆయుధం లాంటిది. అందుకే ఎలాంటి ప్రలోభాలకు తలవంచకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటును వినియోగించుకోవటం ప్రజల ప్రధాన కర్తవ్యం. అప్పుడే దానికి సార్థకత ఉంటుంది.నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. అందుకే ఎవరూ ఓటు అనే విలువైన ఆయుధాన్ని నోటుకు అమ్ముకోవద్దు. మనం వేసే ఓటుతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతున్నది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన వజ్రాయుధం. 'ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజల కొరకు పనిచేస్తూ , ప్రజలే పాలకులుగా గల పాలన విధానమే ప్రజాస్వామ్యం'. మనది సర్వస్వతంత్ర భారతదేశం. 'లౌకిక, సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామిక' దేశమని మన రాజ్యాంగంలో మనమే చెప్పుకున్నాం. స్వేచ్ఛా సమానత్వం మన దేశ ఆదర్శం. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానమని, అందరికీ సమానమైన స్వేచ్ఛ, హక్కులు ఉండాలని రాజ్యాంగంలో రాసుకున్నాం. వ్యక్తులు లేనిదే సమాజం లేదు. సమాజంలో అంతర్భాగం కాకుండా ఏ వ్యక్తీ విడిగా మనుగడ సాగించనూలేడు. అందుకే 'అందరి కోసం ఒక్కడు నిలిచి, ఒక్కని కోసం అందరు కలిసి, ప్రజాస్వామ్య మనుగడను కాపాడుకోవాలంటే ఓటు హక్కు ఒక్కటే మార్గం.మన ప్రాంత, పురోభివృద్ధికి మంచి నేతను ఎన్నుకొని బంగారు బాటలు వేద్దాం. మనం వేసే ఓటే మన భవిష్యత్తు, రాబోయే తరాల మనుగడను నిర్ణయించేది ఓటే. రాజకీయ నాయకుల తల రాతల్ని మార్చే ఆయుధం ఓటు. అందరూ ఓటు వేసినపుడే, రాజ్యాంగం కల్పించిన హక్కుకు సార్థకత లభిస్తుంది. దేశ దిశ, దశను ఓటు మారుస్తుంది. మనం ఓటువేసేది బంగారు భవిష్యత్తు కోసమే అనే విషయం మరచిపోకూడదు.తిరుమల శంకర్

# స్టాక్ మార్కెట్ సంపద 4 లక్షల కోట్ల డాలర్లు

## 727 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

## మళ్లీ 20,000 ఎగువ స్థాయికి నిఫ్టీ



ముంబై: భారత స్టాక్ మార్కెట్లో సరికొత్త రికార్డు నమోదైంది. మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్కరోజే రూ.2.24 లక్షల కోట్లకు పైగా పెరిగి సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.333.29 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రస్తుత మార కం రేటు ప్రకారం, అమెరికా కరెన్సీలో 4 లక్షల కోట్ల డాలర్లకు పెరిగింది. బీఎస్ఈ మార్కెట్ క్యాప్ ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. 2021 మే 24న 3 లక్షల కోట్ల డాలర్లకు పెరిగిన మార్కెట్ సంపద కేవలం రెండున్నరేళ్లలో మరో లక్ష కోట్ల డాలర్ల వృద్ధిని సాధించింది. 2007 మే 28న బీఎస్ఈ మార్కెట్ క్యాప్ తొలిసారిగా లక్ష కోట్ల డాలర్ల స్థాయికి చేరింది. 2014 జూన్ 6న ఒకటిన్నర లక్షల కోట్ల డాలర్లు దాటింది. అంటే, ఇందుకు ఏడేళ్లకు పైగా (2,566 రోజులు) సమయం పట్టింది. ఆ తర్వాత 1,130 రోజులకు (2017 జూలై 10న) 2 లక్షల కోట్ల డాలర్ల మైలురాయిని తాకింది. అంటే, లక్ష నుంచి రెండు లక్షల కోట్ల డాలర్లకు చేరుకునేందుకు పదేళ్ల సమయం పట్టింది. 2 నుంచి 2.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకునేందుకు 1,255 రోజుల సమయం పట్టింది. 2020 డిసెంబరు 16న ఆ రికార్డు నమోదైంది. మార్కెట్లో దీర్ఘకాలిక బుల్ ర్యాలీ కొనసాగుతుండటంతో మదుపరుల సంపద వేగంగా పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బీఎస్ఈ ప్రామాణిక సూచీ సెన్సెక్స్ 6,061.17 పాయింట్లు (9.96 శాతం) ఎగబాకగా, బీఎస్ఈలోని స్మాల్‌క్యాప్ సూచీ 11,062 పాయింట్లు (38.24 శాతం), మిడ్‌క్యాప్ ఇండెక్స్ 8,661 పాయింట్ల(34.21 శాతం ) వృద్ధిని నమోదు చేసుకున్నాయి. మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.50.90 లక్షల కోట్లు పెరిగింది. హెచ్‌డీఎఫసీ సెక్యూరిటీస్ ప్రకారం.. మదుపరుల సంపదపరంగా మనది ఐదో అతిపెద్ద మార్కెట్. అమెరికా (47.78 లక్షల కోట్ల డాలర్లు), చైనా (9.74 లక్షల కోట్ల డాలర్లు), జపాన్ (6.02 లక్షల కోట్ల డాలర్లు), హాంకాంగ్ (4.78 లక్షల కోట్ల డాలర్లు) తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

### సూచీల హైజంప్

విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) కొనుగోళ్ల దన్నుతో ప్రామాణిక ఈక్విటీ సూచీలు బుధవారం భారీగా పుంజుకున్నాయి. సెన్సెక్స్ 727.71 పాయింట్లు ఎగబాకి 66,901.91 వద్దకు చేరుకుంది. నిఫ్టీ 206.90 పాయింట్ల లాభంతో 20,096.60 వద్ద ముగిసింది. రెండు నెలలకు పైగా సమయం తర్వాత నిఫ్టీ మళ్లీ 20,000 స్థాయిని చేరుకోగలిగింది. సెన్సెక్స్‌లోని 30 లిస్టెడ్ కంపెనీల్లో 26 లాభపడగా.. యాక్సిస్ బ్యాంక్ షేరు 3.92 శాతం వృద్ధితో సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది.

### ఐఆర్ఈడీఏ లిస్టింగ్ అదుర్స్

ప్రభుత్వ రంగానికి చెందిన ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవల్‌పమెంట్ ఏజెన్సీ (ఐఆర్ఈడీఏ) తన షేర్లను బుధవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసింది. పబ్లిక్ ఇష్యూ ధర రూ.32తో పోలిస్తే, బీఎస్ఈలో కంపెనీ షేరు 56.25 శాతం ప్రీమియంతో రూ.50 వద్ద లిస్టయింది. ఇంట్రాడేలో మరింత ఎగబాకిన షేరు ధర.. తొలిరోజు ట్రేడింగ్ ముగిసేసరికి 87.46 శాతం లాభంతో రూ.59.99 వద్దకు చేరుకుంది.

# కిరాణ దుకాణాలకు

# కొత్త ఊపిరి.. మళ్లీ పుంజుకుంటాయా?

న్యూఢిల్లీ, నవంబర్ 28: గత కొంతకాలంగా కిరాణా స్టోర్లు లేదా సంప్రదాయ దుకాణాల్లో ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్ఎంసీజీ) అమ్మకాలు క్రమేణా మందగిస్తున్నాయి. ఎఫ్ఎంసీజీ కంపెనీలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న కిరాణాల్లో ఈ పరిస్థితి.. ఆయా సంస్థలకు వ్యాపారాన్ని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత కొనుగోలుదారులను దూరం చేస్తున్నది. దీంతో ఎఫ్ఎంసీజీ ఇండస్ట్రీలో మెజారిటీ వాటాదారులైన మారికో, డాబర్, ఇమామీ, బజాజ్ కన్స్యూమర్ సంస్థలు వ్యూహాత్మక ప్రణాళికల్ని ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యాయి.

### ఈ-కామర్స్‌తో దెబ్బ

ఈ-కామర్స్ సంస్థలు దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాలతోపాటు ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లోకి వేగంగా విస్తరిస్తున్నాయి. ఇది స్థానిక కిరాణాల వ్యాపారానికి పెద్ద ఎత్తునే గండి కొడుతున్నది. ఆన్‌లైన్‌లో కొత్తకొత్త ఉత్పత్తులు, తక్కువ ధరలకే లభిస్తుండటంతో కస్టమర్లు ఎగబడి కొనేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ కూడా అందరికీ అందుబాటులో ఉండటం.. ఆన్‌లైన్ వ్యాపార సంస్థలకు కలిసొస్తున్నది. అయితే ఆన్‌లైన్ మార్కెట్‌లో ఉన్న ఉత్పత్తుల్లో చాలావరకు ప్రధాన సంస్థలవి కావు. దీంతో కిరాణా వ్యాపారుల్లో మళ్లీ ఉత్సాహాన్ని నింపకుంటే తమ ఉనికికే ప్రమాదం అని భావిస్తున్న బడా ఎఫ్ఎంసీజీ సంస్థలు.. గ్రామీణ ప్రాంత కొనుగోలుదారులే లక్ష్యంగా మార్కెట్‌లోకి రాబోయే త్రైమాసికాల్లో మరిన్ని కొత్త ఉత్పత్తుల్ని సరసమైన ధరలకే తీసుకురావాలని యోచిస్తున్నాయిప్పుడు.

### కొత్తగా క్రెడిట్?

వ్యాపారం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కిరాణా వ్యాపారులు హోల్‌సేల్ మార్కెట్‌లో ఉద్దెరపై ఇప్పటికే తీసుకున్న ఉత్పత్తుల బాకీలను చెల్లించలేకపోతున్నారు. దీంతో దుకాణాల్లో సరుకులు నిండుకున్నా కొందరు అరకొర ఉత్పత్తులతోనే వ్యాపారాలు చేస్తుండగా, మరికొందరు పెట్టుబడుల్లేక స్టోర్లనే మూసేస్తున్నారు. ఇక రిలయన్స్ రిటైల్, డీ-మార్ట్ వంటి స్టోర్లతోనూ కిరాణాలకు దెబ్బ తగులుతున్నది. దీంతో కొత్తగా క్రెడిట్ లభించేలా హోల్‌సేల్ మార్కెట్ ద్వారా రిటైల్ వ్యాపారులకు సంకేతాలిచ్చే యోచనలోనూ కంపెనీలు ఉన్నట్టు తెలుస్తున్నది.



### కిరాణాల కోసం ఎఫ్ఎంసీజీల కార్యాచరణ

గ్రామీణ ప్రాంత వ్యాపారాన్ని పెంచే దిశగా బడా కంపెనీల అడుగులు కిరాణా స్టోర్లలో ట్రూ ఎలిమెంట్స్, ఫ్లిక్స్ వంటి డిజిటల్ బ్రాండ్స్‌ను అందుబాటులోకి తేవాలని ప్రయత్నిస్తున్న మారికో కిరాణా దుకాణాల్లో మరింత తక్కువ, సరసమైన ధరలకు ఆకర్షణీయమైన ఉత్పత్తులను తెచ్చే యోచనలో డాబర్ ది మ్యాన్ కంపెనీ, బ్రిల్లారేవంటి ఆన్‌లైన్ బ్రాండ్స్‌ను ఆఫ్‌లైన్ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టాలని చూస్తున్న ఇమామీ ఆన్‌లైన్ మార్కెట్‌కోసం తెచ్చిన ఉత్పత్తులను ఆఫ్‌లైన్‌లోనూ అమ్మేందుకు సిద్ధమైన టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ వివిధ మార్పుల దిశగా చర్యలు

### మార్కెట్ తీరిది..

అక్టోబర్‌లో మూతబడిన రిటైల్ స్టోర్లు 3.4% ఈ ఏడాది ఆగస్టుతో పోల్చితే.. ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో చాలా వరకు ఎఫ్ఎంసీజీ సంస్థలు సంప్రదాయ మార్కెట్‌లో అమ్మకాలు తగ్గినట్టు చూపాయి

# అమ్మకానికి కీలక ఖనిజాలు



న్యూఢిల్లీ, నవంబర్ 28: అరుదుగా లభించే కీలక ఖనిజాలున్న బ్లాక్‌లను విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమయ్యింది. కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలున్న 20 బ్లాక్‌లకు బుధవారం తొలి రౌండ్ వేలం నిర్వహించనున్నట్టు మంగళవారం అధికారిక ప్రకటన తెలిపింది. దేశ ఆర్థికాభివృద్ధికి, జాతీయ భద్రతకు కీలక ఖనిజాలు ముఖ్యమైనవని, ఆన్‌లైన్‌లో రెండు దశల్లో వేలం ప్రక్రియ జరుగుతుందని పేర్కొంది.

ఎంఎస్‌టీసీ ఆక్షన్ ప్లాట్‌ఫామ్‌లో వేలానికి పెడుతున్న మినరల్ బ్లాక్‌ల వివరాలు, వేలం నిబంధనలు తదితరాలు అందుబాటులో ఉంచినట్టు ప్రకటన తెలిపింది. పునరుత్పాదక ఇంధన రంగం, రక్షణ, వ్యవసాయం తదితర రంగాలకు అవసరమైన లిథియం, గ్రాఫైట్, కోబాల్ట్, టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (ఆర్ఈఈ) తదితర ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నామని, ఈ కీలక, వ్యూహాత్మక ఖనిజాలకు భారీ డిమాండ్ ఉందని ప్రభుత్వం వివరించింది. మైనింగ్ రూల్ సవరణ ద్వారా కేంద్రం 24 రకాల కీలక ఖనిజాల్ని ఇటీవల నోటీఫై చేసింది. అలాగే మూడు కీలక ఖనిజాలు లిథియం, నియోబియమ్, ఆర్ఈఈలకు రాయల్టీ రేట్లకు కూడా కేంద్ర క్యాబినెట్ అక్టోబర్‌లో ఆమోదం తెలిపింది.



## వృద్ధిలో భారత్ వేగం.. చైనా నెమ్మది

### వృద్ధి తీరుపై ఎస్అండ్‌పీ అంచనా-

### 2026 నాటికి దేశ జీడీపీ 7 శాతానికి అప్

### ఇదే సమయంలో

### చైనా వృద్ధి 4.6 శాతంగా ఉంటుందని విశ్లేషణ

న్యూఢిల్లీ: ఎకానమీ బాటలో భారత్ వేగంగా పరోగమిస్తుంటే.. చైనా నెమ్మదిస్తోందని ఎస్అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ తన తాజా నివేదికలో పేర్కొంది. 'చైనా స్లోస్... ఇండియా గ్రోస్' అన్న శీర్షికన విడుదలైన నివేదికలో కొన్ని ముఖ్యాంశాలు పరిశీలిస్తే..

- ఆసియాపసిఫిక్ గ్రోత్ ఇంజిన్... చైనా నుండి దక్షిణ, ఆగ్నేయాసియాలకు మారుతుందని అంచనా.
- చైనా వృద్ధి రేటు 2023లో 5.4 శాతంగా అంచనా. 2024లో ఇది 4.6 శాతానికి తగ్గుతుంది. 2025లో 4.8 శాతానికి పెరుగుతుంది. 2026లో మళ్లీ 4.6 శాతానికి తగ్గుతుంది.
- ఇక భారత్ వృద్ధి 2026లో 7 శాతానికి పెరుగుతుంది. ఇదే సమయంలో వియత్నా వృద్ధి 6.8%, ఫిలిప్పైన్స్ వృద్ధి రేటు 6.4 %, ఇండోనేైయా వృద్ధి 5 శాతంగా నమోదయ్యే వీలుంది. భారత్‌తో పాటు ఇండోనేైయా, మలేైయా, ఫిలిప్పైన్స్‌లో దేశీయ డిమాండ్ పటిష్టంగా ఉంది.
- భారత్ వృద్ధి రేటు 2023-24, 2024-25లో 6.4 శాతంగా ఉంటుంది. 2025లో 6.9 శాతంగా, 2026లో 7 శాతంగా సంస్థ అంచనావేస్తోంది. అధిక ఆహార ద్రవ్యోల్బణం, బలహీన ఎగుమతి పరిస్థితులు ఉన్నప్పటికీ భారత్‌లో ఆర్థిక క్రియాశీలత, డిమాండ్ పటిష్టంగా ఉన్నాయి.
- ఆసియాపసిఫిక్ సెంట్రల్ బ్యాంకులు వడ్డీ రేట్లను ఎక్కువగా ఉంచే అవకాశం ఉన్నందున, ఈ ప్రాంతంలోని రుణ గ్రహీతలకు రుణ వ్యయాలు, సేవలు భారీగా ఉంటాయి.
- మధ్యప్రాచ్యంలో సంఘర్షణలు విస్తరిస్తే.. అవి ప్రపంచ సరఫరా చైన్‌ను దెబ్బతీయవచ్చు. ఇది ఇంధన వ్యయాలను పెంచుతుంది. తద్వారా ద్రవ్యోల్బణం పెరుగుతంది. అధిక ఇన్‌పుట్ ఖర్చులు కార్పొరేట్ మార్జిన్‌లను తగ్గించే అవకాశం ఉంది. ఇది డిమాండ్ పరిస్థితులనూ దెబ్బతీసే అవకాశం ఉంది.
- ఆసియాపరిఫిక్ ప్రాంత వృద్ధి అంచనాలను (చైనా మినహా) 2024కు సంబంధించి 4.4 శాతం నుంచి 4.2 శాతానికి తగ్గిస్తున్నాం. పారిశ్రామిక వృద్ధి అవకాశాలపైనా ప్రతికూల ప్రభావాలు ఉండవచ్చు. ప్రత్యేకించి ఎగుమతుల ఆధారిత తయారీ రంగం కఠిన పరిస్థితులను ఎదుర్కొనే ఇబ్బందులు ఉన్నాయి.



## శాటిలాజిక్‌తో టాటా

## అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ జట్టు

### దేశీయంగా 'లియో' ఉపగ్రహాల తయారీ

బెంగళూరు: టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్), అమెరికాకు చెందిన శాటిలాజిక్ వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం భారత్‌లో లో ఎర్త్ ఆర్బిట్ (లియో) ఉపగ్రహాలను తయారు చేయనున్నట్లు ఇరు సంస్థలు తెలిపాయి. ఇందుకోసం కర్ణాటకలోని తమ వేమగల్ ఫ్యాక్టరీలో టీఏఎస్ఎల్ ఉపగ్రహాల అసెంబ్లీ, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ (ఏఐటీ) ప్లాంటును ఏర్పాటు చేనుంది. దేశ రక్షణ బలగాలు, వాణిజ్య అవసరాల కోసం ఉపగ్రహాల తయారీ, ఇమేజరీ డెవలపింగ్ మొదలైన వాటిపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు ఇరు సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో వివరించాయి. పేలోడ్‌లు, ఇతర టెక్నాలజీ కోసం స్థానికంగా చిన్న, మధ్య తరహా సంస్థలతో (ఎస్ఎంఈ) కలిసి పని చేయనున్నట్లు టీఏఎస్ఎల్ సీఈవో సుకరణ్ సింగ్ తెలిపారు. వేగంగా వృద్ధి చెందుతున్న భారతీయ డిఫెన్స్, కమర్షియల్ మార్కెట్లోకి ప్రవేశించడం తమకు ఒక మైలురాయి కాగలదని శాటిలాజిక్ సీఈవో ఎమిలియానో కార్గీమ్యాన్ పేర్కొన్నారు.

## వెబ్3తో భారత్‌లో

## భారీగా కొలువులు.. భారీ వేతనాలకు ఆస్కారం!

### ప్రైమస్ పార్ట్‌నర్స్ నివేదిక




న్యూఢిల్లీ: బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆధారిత కొత్త తరం వెబ్3 రంగంతో భారత్‌లో ఉపాధి కల్పనకు ఊతం లభించగలదని మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సేవల సంస్థ ప్రైమస్ పార్ట్‌నర్స్ ఒక నివేదికలో తెలిపింది. దీని వల్ల భారీ వేతనాలు లభించేందుకు ఆస్కారమున్న 20 లక్షల పైచిలుకు కొలువులు రాగలవని పేర్కొంది. ప్రస్తుతం దేశీయంగా వెబ్3 రంగంలోని 900 పైగా సంస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వివరించింది. 2022లో మొత్తం వెబ్3 డెవలపర్ కమ్యూనిటీలో మన వాటా 11 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. సరఫరా వ్యవస్థ నిర్వహణ, ఆరోగ్య సేవల్లో గోప్యత, విద్య, వోటింగ్ సిస్టమ్స్, ఐడెంటిటీ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల్లో ఇది ఉపయోగపడుతోందని వివరించింది. దీన్ని బాధ్యతాయుతంగా అనుసంధానం చేయగలిగితే పరిశ్రమల ముఖచిత్రం మారిపోగలదని ఈ నివేదికలో ప్రైమస్ పార్ట్‌నర్స్ పేర్కొంది.

# అయిదు ఐపీవోలకు సెబీ గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ: అఫోర్డబుల్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా షెల్టర్ ఫైనాన్స్, పెన్సిళ్ల తయారీ సంస్థ డోమ్స్ ఇండస్ట్రీస్ తదితర అయిదు కంపెనీల పబ్లిక్ ఇష్యూలకు (ఐపీవో) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనా స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, శివ ఫార్మాకెమ్, ఒనెస్ట్ సంస్థలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. వీటికి నవంబర్ 7%--%16 మధ్య సెబీ అబ్జర్వేషన్ లెటర్స్ (ఓఎల్) జారీ చేసింది. ఐపీవోకి సెబీ ఆమోదముద్రగా ఓఎల్‌ను పరిగణిస్తారు. ఇండియా షెల్టర్ ఫైనాన్స్ రూ. 1,800 కోట్లు సమీకరించనుంది. డోమ్స్ కొత్తగా రూ. 350 కోట్ల విలువ చేసే షేర్లను జారీ చేయనుండగా, ప్రమోటర్లు రూ. 850 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు. జనా స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రూ. 575 కోట్ల విలువ చేసే షేర్లను కొత్తగా జారీ చేయనుండగా, ప్రస్తుత ఇన్వెస్టర్లు, 40,51,516 షేర్లను విక్రయించనున్నారు. శివ ఫార్మాకెమ్ ఐపీవో పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉండనుంది. ప్రమోటర్లు రూ. 900 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు. ఎఫ్ఎంసీజీ సంస్థ ఒనెస్ట్ రూ. 77 కోట్ల విలువ చేసే షేర్లను కొత్తగా జారీ చేయనుండగా, ప్రమోటర్లు.. ఇతర వాటాదా రులు 32.5 కోట్ల షేర్లను విక్రయించనున్నారు.





# సినిమా





## అలా చేయడం బాధాకరం

'కాంతార' సినిమాతో టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచాడు కన్నడ యాక్టర్ రిషబ్?శెట్టి ఈ టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తెరకెక్కించిన 'కాంతార' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంతటి ప్రభంజనం సృష్టించిందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు రిషబ్ శెట్టి దర్శకత్వంలో 'కాంతార' ప్రీక్వెల్ 'కాంతార చాప్టర్ -1 రాబోతున్న విషయం తెలిసిందే. కాగా, తాజాగా రిషబ్ శెట్టి గోవా లో జరుగుతున్న 54వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా 2023లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓటీటీ సంస్థలు వ్యవహరిస్తున్న విధానం బాధాకరమన్నారు. 'ఎన్ఎఫ్‌డీసీ ఫిల్మ్ బజార్‌లాంటి వేడుకల్లో ప్రదర్శితమైతే కన్నడ చిత్రాలకు రెవెన్యూ వచ్చేది. కొవిడ్ సమయంలో ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ వినియోగం పెరగడంతో ఆ పరిస్థితి లేదు. కన్నడలో తెరకెక్కిన ఓ కమర్షియల్ సినిమా సక్సెస్ కాలేదని ఓటీటీ సంస్థలు కన్నడ చిత్రాలన్నింటినీ తిరస్కరించడం చాలా బాధాకరం' అని అన్నారు. కన్నడ చిత్రాలకు గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా ఇఫి (%×ఖీఖీ×%) స్పాన్సర్లను కోరారు. ఇక ఇదే వేదికపై తాను కన్నడ చిత్ర పరిశ్రమను వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. 'ఒక్క హిట్‌తో ఇతర నటుల్లా నేను కన్నడ చిత్రపరిశ్రమను వదిలిపెట్టాలనుకోవడం లేదు. కాంతార తర్వాత నాకు ఇతర చిత్ర పరిశ్రమల నుంచి అవకాశాలు వచ్చాయి. కానీ, నేను వాటిని సున్నితంగా తిరస్కరించాను. కన్నడ ప్రేక్షకులకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. కంటెంట్ బాగుంటే చాలు భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రస్తుతం దృష్టంతా కాంతార చాప్టర్ 1పైనే పెట్టాం. కాంతార తీసే సమయంలోనే ప్రీక్వెల్ ఆలోచన వచ్చింది. మూవీ హిట్ కావడంతో ఇప్పుడు చాప్టర్ 1 ను మొదలు పెట్టాం' అంటూ చెప్పుకొచ్చారు. కాగా, ఇఫి వేడుకల్లో 'కాంతార' చిత్రానికి సిల్వర్ పీకాక్ అవార్డు దక్కింది. ఈ పురస్కారం దక్కించుకున్న తొలి కన్నడ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది.



## హృతిక్ రోషన్, తారక్ వార్ 2 రిలీజ్ టైం ఫిక్స్

బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్న చిత్రం వార్ 2. హృతిక్ రోషన్ టైగర్ ష్రాఫ్ కాంబోలో వచ్చిన వార్‌కు కొనసాగింపుగా వస్తున్న ఈ ప్రాజెక్టులో జూనియర్ ఎన్టీఆర్ జాయిన్ కావడంతో అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఇటీవలే వార్ 2 షూటింగ్ స్పెయిన్‌లో నిర్వహించినట్టు అప్‌డేట్ వచ్చింది. ఈ షెడ్యూల్‌లో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్‌కు సంబంధించిన స్టిల్స్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే దానిపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు కావడం విశేషం. ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నింటి బాక్సాఫీస్ వద్ద మోత మోగించాయి. టైగర్ 3 ఎండింగ్‌లో వార్ 2 గ్లింప్స్ కూడా ప్లే చేయగా.. ప్రేక్షకులు థ్రిల్‌కు గురవుతున్నారు. అయాన్ ముఖర్జీ మరోవైపు బ్రహ్మాస్త్ర ఫ్రాంఛైజీ పనులపై కూడా ఫోకస్ పెట్టాడని తెలిసిందే. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర చిత్రంలో నటిస్తున్నాడని తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. దేవరతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రంలో పాపులర్ మలయాళ యాక్టర్ షైన్ టామ్ చాకో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తున్న దేవర 2024 ఏప్రిల్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## బ్రేకప్ స్టోరీ బయటపెట్టిన యాంకర్ శ్రీముఖి



యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. షోల దగ్గర నుంచి ఈవెంట్స్ వరకు తనదైన ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తూ బాగానే గుర్తింపు తెచ్చుకుంది. 30 ఏళ్ల మార్క్ కూడా దాటేసింది. ఈ క్రమంలోనే తాజాగా సోషల్ మీడియాలో అభిమానులతో మాట్లాడుతూ.. బ్రేకప్ గురించి మాట్లాడింది. అలానే పెళ్లి ఎప్పుడు జరుగుతుందనేది హింట్ ఇచ్చేసింది. ప్రస్తుతం పలు షోలతో బిజీగా ఉన్న శ్రీముఖి.. తాజాగా ఇన్‌స్టా బ్రాడ్‌కాస్ట్ ఛానెల్‌లో ఫాలోవర్స్‌తో చిట్‌చాట్‌లో పాల్గొంది. ఈ క్రమంలోనే ఓ నెటిజన్.. ప్రేమలో ఎప్పుడైనా ఫెయిలయ్యావా? అని శ్రీముఖిని అడిగాడు. దీనికి సమాధానమిచ్చిన ఈ బ్యూటీ.. 'బొచ్చెడుసార్లు' అని మొహమాటం లేకుండా చెప్పేసింది. పెళ్లయితే యాంకరింగ్ మానేస్తారా అని మరో నెటిజన్ అడిగాడు. పెళ్లి చేసుకున్నా సరే యాంకరింగ్ విడిచిపెట్టనని, పెళ్లి మాత్రం కచ్చితంగా చేసుకుంటానని శ్రీముఖి చెప్పింది. అయితే ఆ కాబోయే వాడు ఎవరనేది మాత్రం సస్పెన్స్‌లో ఉంచేసింది. దీనిబట్టి చూస్తే త్వరలో శ్రీముఖి.. ఏడడుగులు వేయడం గ్యారంటీ అనిపిస్తుంది. గతంలో బిగ్‌బాస్ షోలో పాల్గొన్న టైంలోనూ శ్రీముఖి తన లవ్-బ్రేకప్ స్టోరీని బయటపెట్టింది. 'గతంలో ఓ వ్యక్తితో రిలేషన్ లో ఉన్నాను. అదే టైంలో ప్రొఫెషనల్ గా క్లిక్ అయ్యాను. పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ బాగుందని అనుకుంటున్న సమయంలో మనస్పర్థలు వచ్చి బ్రేకప్ అయింది. దీంతో చచ్చిపోదామనుకున్నాను. బాధ భరించలేకపోయాను' అని అప్పట్లో శ్రీముఖి చెప్పింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038